ప్రజాశక్తి
శనివారం 9 నవంబర్ 2024
5
విజయనగరం

20 లోగా కొత్త సహకార సంఘాలు ఏర్పాటు

జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్

ప్రజాశక్తి-విజయనగరం కోట

మత్స్య, పశు సంవర్ధక, సహకార శాఖలలో నవంబర్ 20 లోపల కొత్త సహకార సంఘాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ తెలిపారు. శుక్రవారం తన ఛాంబర్ లో ఆయా అధికారులతో సమావేశం నిర్వహించారు. సంఘాల ఏర్పాటుకు ఎటువంటి సంఘాలు లేని గ్రామాలను గుర్తించాలని తెలిపారు. జిల్లాలో 100 సంఘాల ఏర్పాటు చేయాలని లక్ష్యంగా చేశామని, సొసైటీ లు ఏర్పాటు చేసిన తర్వాత కమిటీ వేస్తామన్నారు. మార్చి 31 లోగా ప్రక్రియ పూర్తి చేసి నాబార్డ్ సహకారం తో శిక్షణలు, నిధులు తదితర ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. సమావేశంలో నాబార్డ్ డిడిఎం నాగార్జున, మత్స్య , పశు సంవర్ధక శాఖల జెడిలు నిర్మలా కునారి, డాక్టర్ వైవి రమణ, డిసిసిబి సిఇఒ ఉమా మహేశ్వర రావు, డిసిఒ రమేష్ పాల్గొన్నారు.



రాజధానిలో తేలని పంచాయితీ

- మరోసారి చర్చలకు రావాలని ఎమ్మెల్యే, మార్క్‌ఫెడ్ చైర్మన్‌కు ఆదేశం
- వైసిపి వారికి పనులు ఇవ్వొద్దని ఎమ్మెల్యేకు హితవు
- కలిసికట్టుగా పనిచేయాలని సూచన
- అధిష్టానంతో మాట్లాడి మరోసారి కూర్చుందామని చెప్పిన కమిటీ

ప్రజాశక్తి- నెల్లిమర్ల

నెల్లిమర్ల నియోజకవర్గంలోని టిడిపి, జనసేన వార్ రాజధానికి చేరింది. ఈ నేపథ్యంలో జనసేన ఎమ్మెల్యే నాగమాధవి, మార్కెఫెడ్ రాష్ట్ర చైర్మన్ కర్రోతు బంగార్రాజును అధిష్టానం రాజధాని అమరావతికి పిలిపించింది. వీరిద్దరితో పాటు పార్టీల మధ్య ఉన్న ఇబ్బందులను గుర్తించి వాటిని పరిష్కరించాలని టిడిపి అధిష్టానం పార్టీ నాయకులకు సూచించింది. ఈ మేరకు ఎమ్మెల్యే నాగమాధవిని, కర్రోతు బంగార్రాజును ఆగమేఘాల మీద అమరావతి రావాలని ఆయా పార్టీల అధిష్టానం నుంచి పిలుపు వచ్చింది. దీంతో వీరద్దరూ తమ పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం రాజధాని చేరుకున్నారు. విజయవాడలోని లింగమనేని రమేష్ కార్యాలయంలో వీరిద్దరిని కూర్చొబెట్టి నాయకులు చర్చించారు. ఈ చర్చలకు టిడిపి నుంచి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మంత్రి నిమ్మల రామానాయుడు హాజరు కాగా జనసేన నుంచి ఆపార్టీ నాయకులు, ఎమ్మెల్సీ హరిప్రసాద్ హాజరయ్యారు. తొలుత హరిప్రసాద్ ఎమ్మెల్యే మాధవితోనూ, మంత్రి నిమ్మల రామానాయుడు, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, కర్రోతు బంగార్రాజుతోనూ వేరు వేరుగా మాట్లాడారు. అనంతరం ఇద్దరినీ ఒకే దగ్గర కూర్చొబెట్టి సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. నియోజకవర్గంలో జనసేన ఎమ్మెల్యేగా ఉన్న మాధవి టిడిపితో కలిసి పనిచేయాలని మంత్రి నిమ్మల రామానాయువు సూచించినట్లు సమాచారం. వైసిపి నుంచి జనసేనలో కలిసిన వారికి ఉపాధి పనులు ఎలా అప్పగిస్తారని, చేస్తే జనసేన వాళ్లు చేయాలని, అంతే సమానంగా టిడిపి వాళ్లకు ఇవ్వాలి తప్పితే వైసిపి వారికి ఎలా ఇస్తారని ఎమ్మెల్యేను ప్రశ్నించినట్లు తెలిసింది. ఒకవేళ వైసిపికి చెందిన వారు ఎన్నికల అనంతరం జనసేనలో చేరినా వారికి నాలుగు సంవత్సరాలు పాటు అభివృద్ధి పనులను అప్పగించకుండా చూసుకోవాలని సూచించినట్లు సమాచారం. జనసే, టిడిపి, బిజెపి కలిసి పనులు చేయాలి తప్ప ఎన్నికల్లో కూటమికి వ్యతిరేకంగా పనిచేసిన వైసిపి వారికి పనులు ఎలా అప్పగిస్తారని, ఇప్పటికే వారికి కేటాయించిన పనులను రద్దు చేయాలని మంత్రి సూచించినట్లు తెలిసింది.

మరోసారి కూర్చుందాం

ఇద్దరి సమస్యలను విన్న తరువాత జనసేన ఎమ్మెల్సీ హరిప్రసాద్, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ ఈ సమస్యలను అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని, వారు సూచించిన మేరకు ఇద్దరూ పనిచేయాల్సి ఉంటుందని, కలిసి కట్టుగా పనిచేయకపోతే చర్యలు తప్పవని హెచ్చరించినట్లు సమాచారం. దీంతో మరోసారి చర్చలకు హాజరయ్యేందుకు నాయకులిద్దరూ అంగీకరించి వెనుదిరిగినట్లు తెలిస్తోంది. చర్చలకు హాజరైన వారిలో టిడిపి నెల్లిమర్ల నాయకులు సువ్వాడ రవిశేఖర్, గేదెల రాజారావు, లెంక అప్పలనాయుడు, అవనాపు సత్యనారాయణ, పూసపాటిరేగ నాయకులు మహంతి చిన్నంనాయుడు, తమ్మునాయుడు, ఆకిరి ప్రసాద్, భోగాపురం, పూసపాటిరేగ టిడిపి మండల అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ, కంది చంద్రశేఖర్, మాజీ జెడ్‌పిటిసి పతివాడ అప్పలనారాయణ, జనసేన నాయకులు ఉన్నారు.

నేటి నుంచి వాలీబాల్ పోటీలు

- 13 జిల్లాల నుంచి హాజరు కానున్న 26 బాలబాలికల జట్లు
- రాణించిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపిక
- పోటీలను ప్రారంభించనున్న కలెక్టర్ అంబేద్కర్

భోగాపురం జెడ్‌పి ఉన్నత పాఠశాలలో పోటీలకు సిద్ధం చేసిన కోర్టులు

ప్రజాశక్తి- భోగాపురం

రాష్ట్రస్థాయి 68వ అండర్ 14 వాలీబాల్ క్రీడా పోటీలు భోగాపురం జెడ్‌పి ఉన్నత పాఠశాలలో శనివారం నుంచి మూడు రోజులు పాటు జరగనున్నాయి. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో దీనికి సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయి. బాలురు, బాలికలకు ఒకేసారి ఇక్కడ జరగనున్నాయి. ఎన్నికల కోడ్ అడ్డంకిగా ఉండడంతో ప్రజాప్రతినిధులకు ఆహ్వానం లేకపోవడంతో జిల్లా కలెక్టర్ బిఆర్ అంబేద్కర్ ఈ పోటీలను ఉదయం 10గంటలకు ప్రారంభించనున్నారని నిర్వాహకులు తెలిపారు. అలాగే రాష్ట్ర వ్యాయామ విద్య ఇన్‌స్పెక్టర్ జి. భానుమూర్తి రాజు కూడా హాజరుకానున్నారు. రాష్ట్రస్థాయిలో జరిగే ఈ పోటీలకు ఉమ్మడి 13 జిల్లాల నుంచి మొత్తం బాలురు, బాలికలకు సంబంధించి 26 జట్లు హాజరుకానున్నాయి. ఒక్కో జట్టులో 12మంది సభ్యులు ఉంటారని నిర్వాహకులు తెలిపారు. ఇక్కడ ప్రతిభ చూపిన 12మంది క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నారు. వారణాసిలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో ఈ జట్టు ఆంధ్రప్రదేశ్ తరుపున పాల్గొంటుందని తెలిపారు.

ఎటువంటి ఇబ్బందులూ లేకుండా ఏర్పాట్లు

క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేస్తున్నారు. క్రీడాకారులు, ఆయా జిల్లాల వ్యాయామ ఉపాధ్యాయులు సిబ్బంది కలిసి సుమారు 400మంది హాజరుకానున్నారు. వీరందరికి వసతి, భోజన సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నారు. భోగాపురం ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్‌లో బాలికలకు వసతి ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దాతలు కూడా తమవంతు సహకారం అందిస్తుండడంతో ఈ క్రీడలను విజయవంతం చేయాలని జిల్లా వాలీబాల్ అసోషియేషన్ నిర్ణయించింది. స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కె. కృష్ణంరాజు, రాష్ట్ర వాలీబాల్ అసోషియేషన్ కార్యదర్శి టి.వి భగవాన్‌దాస్, జిల్లా వాలీబాల్ అసోషియేషన్ సభ్యులు కె. సన్యాసినాయుడు, పరిశీలకుల చందనవర్మ, బొప్పడాం, భోగాపురం పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, మహేష్ కుమార్ దీనికి సంబంధించిన వివరాలను శుక్రవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

రాష్ట్రస్థాయి జట్టును ఎంపిక చేయనున్నాం

రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి జిల్లాల నుంచి బాలురు, బాలికలు కలిపి 26 జట్లు హాజరవుతున్నాయి. ఇక్కడ ప్రతిభ చూపిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపిక చేయనున్నాం. ఆ జట్టుకు పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చి వారణాసిలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఆంధ్రప్రదేశ్ నుంచి పాల్గొంటారు.

కె.కృష్ణంరాజు, ఎస్‌జిఎఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి

పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేసాం

వివిధ జిల్లాలు నుంచి వచ్చే క్రీడాకారులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేశాం. వారికి వసతి, భోజన సదుపాయాలను కూడా కల్పిస్తున్నాం. వాలీబాల్ కోర్టులను కూడా సిద్ధం చేశాం. రాష్ట్రస్థాయిలో జరుగుతున్న ఈ క్రీడలను విజయవంతం చేసేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తున్నాం.

కెవిఎన్ రాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శి, భోగాపురం

కేన్సర్‌పై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-విజయనగరంటౌన్

జాతీయ క్యాన్సర్ అవగాహన కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, కళాశాల ఆధ్వర్యాన శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల మహిళా సాధికారక సమితి, జంతు శాస్త్ర విభాగాలు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశాయి. రెడ్ క్రాస్ సొసైటీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి సి హెచ్ వేణుగోపాలరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేన్సర్‌ను ముందుగా గుర్తించడం వలన మరణాల సంఖ్యను తగ్గించవచ్చుని, కణితులు, గడ్డకట్టిన ప్రదేశంగా ఉంటే నొప్పి వచ్చిన, వెంటనే డాక్టర్ సంప్రదించి కేన్సర్ రాకుండా నిరోధించే అవకాశం ఉందని తెలిపారు. మనిషి ఎత్తుకు తగ్గట్టు బరువు ఉండాలని, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులకు, పొరుగువారు అవగాహన కల్పించాలని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ డి అప్పారావు సూచించారు. జంతు శాస్త్ర విభాగ్యపతి రూపవాణి, సీనియర్ అధ్యాపకురాలు సీతారత్నం, డాక్టర్ పి జయలక్ష్మి. డాక్టర్ బి సుభ తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల మరమ్మతులు వెంటనే ప్రారంభించాలి

కలెక్టర్ బిఆర్ అంబేద్కర్

ప్రజాశక్తి-విజయనగరంకోట

గుంతలు లేని రహదారుల నిర్మాణంలో భాగంగా జిల్లాలో చేపడుతున్న 68 రహదారి మరమ్మతుల పనులన్నిటినీ సోమవారం లోగా ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆదేశించారు. జిల్లాలో 932 కిలో మీటర్ల రహదారి మరమ్మత్తుల పనులను జనవరి నాటికి పూర్తి చేయవలసి ఉన్నందున వెంటనే పనులను ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. శుక్రవారం ఆర్ అండ్ బి అధికారులతో రహదారి మరమ్మత్తుల పనులపై తన ఛాంబర్ లో సమీక్షించారు. నియోజకవర్గం వారీగా మంజూరైన పనులను, ప్రారంభం అయిన పనుల పై ఆరా తీశారు. 68 పనులకు గానూ 3 పనులే ప్రారంభం అయ్యాయని ఎస్ఇ కాంతిమతి తెలిపారు. సోమవారం నుండి ప్రతిరోజూ సమీక్షిస్తానని, ప్రతి రోజు పర్యటించి పనుల పురోగతిని స్వయంగా పరిశీలిస్తామని, అంతే కాకుండా పనుల నాణ్యత పై కూడా తనిఖీ చేస్తానని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజూ పనులు జరగాలని, సోమవారం పనులను ప్రారంభించి ఆ రోజు సమీక్ష కు ప్రారంభమైన పనుల ఫోటోలు కూడా తీసుకుని హాజరవ్వాలని సూచించారు. ఆర్అండ్‌బి ఇఇ, డిఇలు పాల్గొన్నారు.

సిపిఎం జిల్లా మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఈనెల 16,17 తేదీల్లో జరుగనున్న సిపిఎం 10వ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ పార్టీ నాయకులు పి.రమణమ్మ ఆధ్వర్యాన శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అయ్యన్న పేట, కామాక్షినగర్ , జగదాంబ నగర్ లో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా రమణమ్మ మాట్లాడుతూ జిల్లాలో ను నగరంలోనూ ప్రజా సమస్యలపై ఆనేక పోరాటాలు చేసింది సిపిఎం మాత్రమేనని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టేందుకు అనేక పోరాటాలు చేశామని స్టీల్‌ప్లాంట్‌రక్షణకు పోరాడుతున్నామని,కావున సిపిఎంను ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో బి. రమణ, గురజాడ నగర్, బుద్ధ దేవ్ రామకృష్ణరాజు, ఎం.చంటి, ఎం.లక్ష్మి, జి. పుణ్యవతి, డి. ప్రభుదాస్ , బి. దేవరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికపై సందిగ్ధం

- ధీమా వ్యక్తం చేస్తున్న సిట్టింగ్ ఎమ్మెల్సీ రఘురాజు
- పోటీకి సై అంటూ రెండో సెట్ నామినేషన్ దాఖలు చేసిన శంబంగి

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

జిల్లాలోని స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై తీవ్ర సంద్ధిగత నెలకొంది. కోర్టు ఆదేశాలతో తాను ఎమ్మెల్సీ పదవిలో కొనసాగేందుకు ఎలాంటి ఢోకా లేందంటూ ఇందుకూరి రఘురాజు ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు వైసిపి తరపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి చినఅప్పలనాయుడు కూడా స్థానిక సంస్థల్లో అవసరానికి మించినంత మెజార్టీ ఉన్న నేపథ్యంలో గెలుపు తనదేనంటూ ముందుకు సాగుతున్నారు. ఇంకోవైపు కోర్టు ఆదేశాల తరువాత కూడా ఎన్నికల సంఘం వెనక్కి తగ్గినట్లు కనిపించడం లేదు. నామినేషన్ల స్వీకరణ మొదలుకుని, ఎన్నికల ఏర్పాట్లు వరకు యథాతథంగా ముందుకు సాగుతున్నాయి. ఎన్నికల కోడ్ పక్కాగా అమలు చేయాలని ఎన్నికల అధికారి (జిల్లా కలెక్టర్) డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కూడా ఇటీవల ప్రకటించారు. దీంతో, ఈ ఎన్నికల వ్యవహారంపై తీవ్ర సందిగ్ధత, అయోమయ పరిస్థితులు నెలకున్నాయి. జిల్లాలో 549 ఎంపిటిసి, 34 జెడ్‌పిటిసి, 160 కౌన్సిలర్లు, కార్పొరేటర్, 9 నియోజకవర్గ స్థానాలు ఉన్నాయి. ఈ లెక్కన మొత్తం 743 మంది ఓటర్లు కాగా, ఇందులో 9మంది ఎంపిటిసి సభ్యులు రాజీనామా చేయడంతో ఆ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. దీంతో, ప్రస్తుత ఓటర్ల మాత్రం 734మందే. ఇందులో అత్యధికంగా వైసిపికి చెందిన వారు 579 మంది ఉన్నారు. టిడిపికి మిగిలినవారు కేవలం 155 మంది మాత్రమే. ఈ నేపథ్యంలో టిడిపి నుంచి పోటీచేసేందుకు నాయకులెవరూ ఆసక్తి చూపడం లేదు. ఒకరిద్దరు అవకాశం ఇస్తే పోటీచేస్తామంటూ ప్రకటనలు చేస్తున్నా 'ఓడిపోయేకన్నా ఒసిలిపోతే మేలు' అన్న రీతిలో టిడిపి వ్యవహరిస్తోంది. దీంతో, తమ గెలుపు అనివార్యమంటూ వైసిపి నాయకులు, క్రియాశీలక కార్యకర్తలు చెబుతున్నారు. ఇందుకు తగ్గట్టే వైసిపి అభ్యర్థి గురు, శుక్రవారాల్లో ఒక్కొక్కటి చొప్పున రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. 11న మరో సెట్ కూడా నామినేషన్లు వేయనున్నట్టు సమాచారం. అసలు ఎన్నిక జరిగితే కదా అంటూ ఎమ్మెల్సీ రఘురాజు, ఆయన అనుచరులు, టిడిపిలోని కొందరు నాయకులు అంటున్నారు.

గత ప్రభుత్వంలో వైసిపి తరపున స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఇందుకూరి రఘురాజు ఎన్నికైన విషయం విధితమే. కాలపరిమితి ప్రకారం ఆయన 2027 నవంబర్ 31వరకు కొనసాగాల్సివుంది. కానీ, గడిచిన సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు సాగించారన్న అభియోగంతో అదే పార్టీకి చెందిన పాలవలస విక్రాంత్ శాసన మండలి చైర్మన్ మోషేన్‌రాజుకు ఫిర్యాదు చేశారు. దీంతో, శాసన మండలి చైర్మన్ అనర్హత వేటు విధించి ఈ ఏడాది జూన్ 2న డిస్మిస్ చేసిన సంగతి విధితమే. దీనిపై రఘురాజు అప్పట్లోనే కోర్టును ఆశ్రయిం చారు. కోర్టు ఆరువారాలపాటు స్టే విధించింది. ఈ విషయమై బుధవారం (ఈనెల 6న) కోర్టు తీర్పురావాల్సి ఉన్నప్పటికీ, 3వ తేదీనే ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి షెడ్యూల్ విడుదల చేసింది. వెంటనే కోడ్ అమల్లోకి వచ్చింది. వాస్తవానికి కోర్టు వాయిదా మూడు రోజులకు ఉందని తెలిసి కూడా ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసియడం, 6వ తేదీన సిట్టింగ్ ఎమ్మెల్సీకి అనుగుణంగా కోర్టు తీర్పు వెలువడం వంటి కారణాలతో ఎన్నికల ప్రకియపై అద్యంతం ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు.

శంబంగి రెండోసెట్ నామినేషన్ దాఖలు

వైసిపి అభ్యర్థిగా శంబంగి వెంకట చినప్పలనాయుడు 2వ సెట్ నామినేషన్ దాఖలు చేశారు. కలెక్టర్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి జాయింట్ కలెక్టర్ ఎస్ సేతు మాధవన్ కు మధ్యాహ్నం తన నామినేషన్ పత్రాలు అందజేశారు. మోడల్ కోడ్ ను తప్పక పాటించాలని, సమావేశాలకు అనుమతులు తీసుకోవాలని అభ్యర్థికి సూచించారు.

అక్రమ నిర్మాణాలను పరిశీలిస్తున్న కమిషనర్

అక్రమ నిర్మాణాలపై చర్యలు : కమిషనర్

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

పూల్ బాగ్ ప్రాంతంలో కాలువలు, రహదారులను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను నగరపాలక సంస్థ కమిషనర్ పి. నల్లనయ్య ఆదేశాలతో సిబ్బంది శుక్రవారం తొలగించారు. అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయ సమీపంలో ఉన్న ఓ భవనం కాలువను ఆక్రమించి ప్రహరీ గోడ నిర్మాణాన్ని చేపట్టారు. కాలువను కప్పేసి బహుళ అంతస్థును మరొకరు నిర్మించారు. వీటిని గుర్తించిన కమిషనర్ పి. నల్లనయ్య ప్రణాళిక సిబ్బందిని పిలిచి వెంటనే తొలగించాలని ఆదేశించారు. దీంతో టిపిఎస్ అనిత నేతృత్వంలో బృందం తక్షణమే అక్కడకు వెళ్లి ఆయా అక్రమ నిర్మాణాలను తొలగించారు. అనుమతులు లేని నిర్మాణాలను సహించబోమని తెలిపారు.

ప్రతి శుక్రవారం డ్రై డే

ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి దోమల వద్ధి నియంత్రణకు దోహదపడాలని ప్రజలకు కమిషనర్ పి.నల్లనయ్య స్పష్టం చేశారు. ఈ మేరకు ప్రజలలో మరింత విస్తత అవగాహన కల్పించాలని సచివాలయ కార్యదర్శులకు ఆదేశించారు. దీంతో ప్రతి శుక్రవారం శానిటేషన్ కార్యదర్శులు, ఎఎన్ఎంలు టీములుగా ఇంటింటికి వెళ్లి నీటి నిల్వలను శుభ్రపరచి ప్రజలను చైతన్య పరుస్తున్నారు.

ఘనంగా ప్రణాళిక దినోత్సవం

భవిష్యత్తులో అద్భుత నగరాలుగా రూపాంతరం చెందడానికి ప్రణాళిక విభాగం కీలక భూమిక పోషిస్తుందని నగరపాలక సంస్థ కమిషనర్ పి.నల్లనయ్య అన్నారు. శుక్రవారం ప్రపంచ పట్టణ ప్రణాళిక దినోత్సవాన్ని ప్రణాళిక విభాగం అధికారులు ఘనంగా నిర్వహించారు. ముందుగా అసిస్టెంట్ సిటీ ప్లానర్లు ఐవి రమణమూర్తి, హరిబాబు తదితరులు కమిషనర్ పి. నల్లనయ్యను సత్కరించారు. అనంతరం ప్రపంచ పట్టణ ప్రణాళిక దినోత్సవంతో రూపొందించిన కేకును కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. సర్వేయర్ సింహాచలం, టిపిఒ అప్పలరాజు, టిపిఎస్ అనిత, సిబ్బంది పాల్గొన్నారు.

మృతి చెందిన గొర్రె పిల్లలు

కుక్కల దాడిలో 5 గొర్రె పిల్లలు మృతి

ప్రజాశక్తి- వంగర

వీధి కుక్కల దాడిలో 5 గొర్రె పిల్లలు మృతి చెందిన ఘటన రుషింగి గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.. గ్రామానికి చెందిన కుర్మాన సూరిబాబు తన గొర్రెల మందను గురువారం రాత్రి శాలల్లో పెట్టి ఇంటికి వెళ్లిపోయాడు. శుక్రవారం ఉదయం వచ్చి చూసేసరికి 5 గొర్రె పిల్లలు మృతిచెంది ఉండటాన్ని గమనించి కన్నీరు మున్నీరయ్యాడు. కుక్కల దాడిలో గొర్రె పిల్లలు మృతి చెందాయని తెలిపాడు.

పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి-విజయనగరంకోట

పోలీసు సిబ్బంది సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్‌పి వకుల్‌జిందాల్ తెలిపారు. జిల్లా పోలీసుశాఖలో వివిధ హోదాల్లో పని చేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది సమస్యల పరిష్కారానికి శనివారం 'పోలీసు వెల్ఫేర్ డే' నిర్వహించి, సిబ్బంది నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ పోలీసు సంక్షేమానికి ప్రాధాన్యత కల్పిస్తానని తెలిపారు.

రక్షణ కోసమే అట్రాసిటీ యాక్ట్

అవగాహన సదస్సులో కలెక్టర్ అంబేద్కర్

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్

ప్రజాశక్తి-లక్కవరపుకోట

వివక్షత, వేధింపులనుంచి రక్షణ పొందేందుకే ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టాన్ని రూపొందించారని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్పష్టం చేశారు. ఈ చట్టంపై సంపూర్ణ అవగాహన చేసుకొని, దానిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ నేర పరిశోధనా విభాగం (ఎపిసిఐడి), విశాఖపట్నం ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో లక్కవరపు కోటలో, ఎస్‌సి ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టం పై అవగాహనా సదస్సును శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిధిగా హాజరైన కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ, సుమారు 35 ఏళ్ల క్రితం ఈ చట్టం అమల్లోకి వచ్చినప్పటికీ, దీనిపై చాలామందికి ఇప్పటికీ అవగాహన లేదని చెప్పారు. ఎస్‌సి, ఎస్‌టిల సంరక్షణ కోసం చేసిన ఈ చట్టంవల్ల ఎంతోమందికి ప్రయోజనం చేకూరిందని, వారి హక్కులు పరిరక్షించబడ్డాయని చెప్పారు. కొన్ని ఇతర చట్టాల మాదిరిగానే అప్పడప్పుడూ ఈ చట్టాన్ని కూడా దుర్వినియోగం చేస్తున్న సంఘటనలు కూడా ఉన్నాయన్నారు. ఇప్పటికీ పలు చోట్ల అసమానతలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ చట్టంపై ఉన్న అపోహలను తొలగించాలని, దీనిని సక్రమంగా వినియోగించుకొనేలా చూడాలని కలెక్టర్ సూచించారు.

జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ మాట్లాడుతూ, కుల వివక్షత, అంటరానితనం తదితర సామాజిక దురాగతాలను రూపుమాపేందుకు ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టాన్ని రూపొందించామని చెప్పారు. కులం ఆధారంగా ఎవరినీ చిన్నచూపు చూడకూడదన్నది, వేధింపులకు గురి చేయకూడదన్నది ఈ చట్టం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. అట్రాసిటీ చట్టం అమలును ప్రతీ మూడు నెలలకోసారి జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ ద్వారా, ప్రతీనెలా మండల స్థాయి కమిటీల ద్వారా పర్యవేక్షిస్తామని తెలిపారు.

సిఐడి విశాఖ ప్రాంతీయ కార్యాలయం అదనపు ఎస్‌పి డాక్టర్ జి.ప్రేమ్ కాజల్ మాట్లాడుతూ, సదస్సు నిర్వహణ వెనుక ముఖ్య ఉద్దేశ్యాన్ని వివరించారు. తమ విభాగం ప్రత్యేకంగా ప్రచురించిన పుస్తకాలను కూడా పంపిణీ చేస్తున్నామని ఆమె తెలిపారు. సదస్సులో ముందుగా బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళు లర్పించారు. కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ బి.రామానందం, సీనియర్ ఎపిపి కె.కేశవరావు, కొత్తవలస బార్ అసోసియేషన్ అధ్యక్షులు డివిఆర్ దేవి, ఎస్‌సిఎస్‌టి సెల్ డిఎస్‌పి ఎం.వీరకుమార్, తాహశీల్దార్ ప్రసాదరావు, సిఐడి నుంచి ఎంఎన్ భూపాల్ , పలువురు ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

ట్రూఅప్ ఛార్జీలపై కాంగ్రెస్ నిరసన

ప్రజాశక్తి-విజయనగరం కోట

రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్‌ఛార్జీల సర్దుబాటు పేరుతో ప్రజలపై భారాలు వేయొద్దని డిసిసి అధ్యక్షులు ఎం.విద్యాసాగర్ డిమాండ్ చేశారు. విద్యుత్తు ట్రూ అప్‌ఛార్జీలను నిరసిస్తూ జిల్లా కోర్టు వద్దగల విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద కాంగ్రెస్‌నాయకులు నిరసన తెలిపారవు. ఈ సందర్భంగా విద్యాసాగ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు ఇప్పటికే విద్యుత్ ధరాభారంతో ఆందోళన చెందుతున్నారని, విద్యుత్ చార్జీలను పెంచి రాష్ట్ర ప్రజలపై మరింత అదనపు భారాన్ని మోపవద్దని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నో మోసపూరిత హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, ఏ ఒక్కటీ అమలు చేయడం లేదని అన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచితే ధరల భారం మరింత పెరిగి సామాన్య ప్రజలు బతకలేని పరిస్థితి నెలకొంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల హామీల్లో అధికారంలోకి రాగానే ప్రజలపై ఎటువంటి విద్యుత్ భారం లేకుండా విద్యుత్ అందిస్తామన్నారని, కానీ నేడు టిడిపి కూటమి ప్రభుత్వం ఐదు నెలల లోనే 18 వేల కోట్లు సర్‌ఛార్జీలపేరుతో ప్రజలపై భారాలే వస్తోందని అన్నారు. అధికారంలోకి వచ్చి ఐదు నెలలు పూర్తి కావస్తున్నా, మహిళలకు ఇచ్చిన ఉచిత బస్సు హామీ ఏమైందని నిలదీశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్. శ్రీనివాస్, గంట సతీష్, గేదెల తిరుపతి, రామచంద్ర రాజు, దుర్గాప్రసాద్, కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడు పూడి శ్రీను, సీనియర్ నాయకులు సుంకర సతీష్, బంగారు నాయుడు, మహమ్మద్ షరీఫ్ పాల్గొన్నారు.

న్యాయ సేవల దినోత్సవంపై అవగాహన

ప్రజాశక్తి- శృంగవరపు కోట

న్యాయ సేవల దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవా కమిటీ చైర్మన్ సబ్బవరపు వాణి అధ్యక్షతన న్యాయ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్థికంగా, సామాజికంగా, ఏ ఇతర కారణాల వల్లనైనా వెనుకబడిన వాళ్లకి న్యాయం అందకుండ ఉండే పరిస్థితులను రూపుమాపడానికి న్యాయ సేవ అధికార చట్టం 1995 నవంబర్ 9న ఏర్పాటు చేశారన్నారు. ఈ సందర్భంగానే ప్రతి సంవత్సరం నవంబర్ 9న న్యాయ సేవల దినోత్సవం జరుపుతున్నామన్నారు. ఈ చట్టం ప్రకారమే తాలూకా స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ప్రతి న్యాయస్థాన ప్రాంగణంలో న్యాయ సేవ సంస్థలను ఏర్పాటు చేశారన్నారు. వీటి ద్వారా పేదలకు ఉచితంగా న్యాయ సహాయం అందించడమే కాకుండా వారికి ఉన్న వివాదాలకు ప్రభుత్వం తరపున ఉచితంగానే న్యాయవాదిని నియమించి కేసులను న్యాయస్థానంలో నడిపించుకోవడానికి అవకాశం కల్పించారన్నారు. సివిల్ కేసులు గాని రాజీ ఆమోదయోగ్యమైన క్రిమినల్ కేసులు గాని ఇరుపక్షాలు రాజీ అయ్యే అవకాశం ఉన్నట్లయితే ఆ కేసులను రాజీ పరిష్కారం చేసి సివిల్ కేసులలో వాది చెల్లించిన కోర్టు ఫీజును తిరిగి వాపస్ ఇచ్చే విధానం ఈ చట్టం కల్పించిందన్నారు. నేడు న్యాయ సేవా సంస్థలు విస్తృతమైన సేవలను అందిస్తున్నాయని ప్రభుత్వపరంగా ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు గాని వసతి సౌకర్యాలు గాని మరి ఏ ఇతర విషయాలు ప్రజలకు అర్హత ప్రకారం అందని పక్షంలో ఈ న్యాయ సేవ సంస్థలను సంప్రదించవచ్చునన్నారు. కేవలం కోర్టు బయట ఉన్న కక్షిదారులకే కాకుండా కారాగారాలలో ఉన్న ఖైదీలకు కూడా వారి ఆర్థిక పరిస్థితులను బట్టి ఉచితంగా క్రిమినల్ కేసులలో బెయిల్ కేసు విచారణ వంటి అంశాలకు న్యాయవాదులను నియమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కోట న్యాయవాదుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు జి.సూరిదేముడు, బి.సత్యన్నారాయణ, మాజీ అధ్యక్షుడు అల్లు సత్యాజీ, యమ్ అనురాధ, బొబ్బిలి రామకృష్ణ ప్రసంగించారు. స్పెషల్ జ్యుడిషల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ జి.అప్పలనాయుడు, సీనియర్ న్యాయవాదులు ఎం. కామేశ్వర రావు, జి.ప్రకాష్ రావు, ఇతర సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జడ్జి సబ్బవరపు వాణి

ఎస్ఐపై ఫిర్యాదు

తెర్లాం: మండలంలోని ఉన్న పంచాయతీ కార్యదర్శులను అవమాన పరిచిన ఎస్ఐ సాగర్ బాబుపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం తహశీల్దార్‌కు వినతి పత్రాన్ని అందించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ పింఛన్ విత్‌డ్రాకు వెళ్లిన కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లతో ఎస్ఐ సాగర్ బాబు క్రిమినల్‌తో మాట్లాడినట్లు మాట్లాడుతూ అభ్యంతర కరమైన అసభ్యమైన పదజాలం ప్రయోగించారన్నారు. సచివాలయ ఉద్యోగులంతా అస్సలు ఏమాత్రం చదువుకున్నట్లు లేరని, మీకు ఊరకే ఉద్యోగాలు వచ్చేసాయని, మీ మోకాలు ఇరగ్గొడతానని, చూస్తే ఎవడూ చదివినట్టు కూడా లేరని కఠినంగా మాట్లాడారన్నారు. ఆయన వ్యవహార తీరుతో తమ మనోభావాలు దెబ్బతిన్నాయని చెప్పారు. మహిళా సంరక్షణ కార్యదర్శులతో మీటింగ్ పెట్టి సెక్రెటరీ మీకు డ్యూటీలు వేస్తే మీరు చేయకండని ఎవరైనా అడిగితే తనపేరు చెప్పండని చెప్పినట్లు తెలిపారు.

ఘనంగా ఆనంద్ పుట్టినరోజు వేడుకలు

నెల్లిమర్ల: టిడిపి మండల అధ్యక్షులు, ఎయిమ్స్ విద్యా సంస్థల అధినేత కడగల ఆనంద్‌కుమార్ పుట్టిన రోజు వేడుకలను టిడిపి కార్యకర్తలు, అభిమానులు మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా రామతీర్థం జంక్షన్‌లో టిడిపి విజయనగరం పార్లమెంటరీ మహిళా అధ్యక్షులు సువ్వాడ వనజాక్షి ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 80 మంది యువత రక్తదానం చేశారు. పట్టణంలోని కుసుమంచి వృద్ధాశ్రమం, సామాజిక ఆరోగ్య కేంద్రం, మారుతీ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. రక్తదానం చేసిన వారిలో గరికిపేట మాజీ సర్పంచ్ చింతపల్లి సత్యనారాయణ, డీలర్ల సంఘం మండల అధ్యక్షులు మహంతి శ్రీనివాసరావులతో పాటు పలువురు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నగరపంచాయతీ చైర్‌పర్సన్ బంగారు సరోజిని, కౌన్సిలర్లు అవనాపు సత్యనారాయణ, కింతాడ కళావతి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

బిఒబి సేవలు అభినందనీయం

పూసపాటిరేగ : బ్యాంక్ ఆఫ్ బరోడా (బిఒబి) సేవలు అభినందనీయమని ఎంపిడిఒ రాధిక అన్నారు. శుక్రవారం పూసపాటిరేగలో బ్యాంక్ ఆఫ్ బరోడా వేరొక భవనంలోకి మార్చారు. ఈ సందర్భంగా నూతన భవనంలో బ్యాంకును ఆమెతోపాటు బ్యాంక్ రీజనల్ మేనేజర్ పిఎం ప్రధాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు గంట సమయంలోనే రుణాలు ఇవ్వడం అభినందనీయమన్నారు. రీజనల్ మేనేజర్ ప్రధాన్ మాట్లాడుతూ బ్యాంక్ ఆఫ్ భరోడా లక్ష కోట్లు టర్నవర్‌తో ఖాతాదారుల మన్ననలు పొందుతుందన్నారు. మేనేజర్ పి. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం బ్యాంకుకు 12 వేల మంది ఖాతాదారులు ఉన్నారన్నారు. ఖాతాదారులకు మరింత సేవలందించేందుకు బ్యాంకు భవనం మార్పు చేసామన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగులతో పాటు గ్రామ పెద్దలు నారాయణమూర్తి రాజు, వసంత, పాల్గొన్నారు.

బస్సు నడిపేందుకు రూట్ సర్వే

వేపాడ: మండల కేంద్రం నుంచి అనకాపల్లి జిల్లా చోడవరం వరకు ఆర్‌టిసి బస్సు నడపమని వేపాడ మండల ప్రజలు విజ్ఞప్తి మేరకు శుక్రవారం ఎస్‌కోట డిపో యాజమాన్యం రూట్ సర్వే నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఎస్.కోట ఆర్‌టిసి డిపో సిబ్బంది పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

ఆటోను ఢీ కొట్టిన ఆర్‌టిసి బస్సు

కొత్తవలస: మండలంలో పాత రైల్వే స్టేషన్ వద్ద వాల్తేరు డిపోకు చెందిన 68 కె బస్సు శుక్రవారం ఆటోను ఢీకొట్టింది. విజయనగరం జిల్లా కేంద్రానికి చెందిన కొంతమంది పెందుర్తి మండలం సరిపల్లి గ్రామంలో పెళ్లి సంబంధం నిమిత్తం ఆటోలో వచ్చి తిరిగి విజయనగరం వైపు ప్రయాణిస్తుండగా కొత్తవలస పాత రైల్వే స్టేషన్ ప్రాంతంలోకి వచ్చేసరికి కొత్తవలస ఆర్‌టిసి కాంప్లెక్స్ నుంచి ఆర్కేబీచ్‌కు వెళుతున్న బస్సు వేగంగా వచ్చి ఆటోను బలంగా ఢీ కొంది. దీంతో ఆటో బోల్తా కొట్టడంతో ఆటోలో ప్రయాణిస్తున్న వారికి గాయాలయ్యాయి. వెంటనే సమాచారం తెలుసుకున్న స్థానిక పోలీస్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను ప్రయివేట్ ఆస్పత్రికి తరలించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. అయితే ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టమూ లేకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

22 టన్నుల పిడిఎస్ బియ్యం పట్టివేత

కొత్తవలస: పిడిఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నారన్న పక్కా సమాచారంపై విజిలెన్స్ సిఐ సతీష్ కుమార్, మండల పౌర సరఫరాల శాఖ అధికారులు ఎల్ రామకృష్ణ మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో మాటు వేసి లారీని అదుపులోకి తీసుకున్నారు. వేపాడ మండలం రామస్వామి పేట నుంచి విశాఖ జిల్లా ఆనందపురం మండలం పెద్దిపాలెం గ్రామంలో గల ఓ రైస్ మిల్లు 447 బస్తాలలో సుమారు 22 టన్నుల బియ్యాన్ని లారీలో అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారంతో మాటు వేసి పట్టుకున్నట్లు సిఐ తెలిపారు. పట్టుకున్న బియ్యాన్ని సీజ్ చేసి కొత్తవలస మండలం చింతలపాలెం గ్రామంలో గల పౌరసరఫరాల శాఖ గోడౌన్‌లో భద్రపరిచామన్నారు. బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టనున్నట్లు తెలిపారు.

గంజాయి కేసులో వ్యక్తి అరెస్టు

రామభద్రపురం: గంజాయి తరలిస్తున్న కేసుకు సంబంధించిన వ్యక్తిని శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు. బొబ్బిలి రూరల్ సిఐ కె. నారాయణరావు తెలిపిన వివరాల మేరకు.. 2019 జూన్ 15వ తేదీన గంజాయి అక్రమంగా తరలిస్తుండగా పోలీసులకు పట్టుబడకుండా పరారైన నిందితుడు ఇప్పుడు పట్టుబడటంతో అరెస్టు చేశామన్నారు. విశాఖ జిల్లా తామరబిల్లి గ్రామం నుంచి 171 కిలోల గంజాయిని వ్యాన్‌లో అక్రమంగా తరలిస్తుండగా మండల పరిధిలోని కొట్టక్కి పెట్రోలు బంకు సమీపంలో పట్టుకున్నామన్నారు. ఈ కేసులో అప్పట్లో ఏ-1 నిందితుడుగా ఉన్న వెణ్ణెల రమేష్‌కుమార్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా అతను ఇచ్చిన సమాచారం మేరకు ఏ-3 నిందితుడిగా ఉన్న చందా రాజేశ్వర్‌ను స్థానిక బైపాస్ రోడ్డులో అరెస్టు చేశామని తెలిపారు. ఈ కేసులో మరో వ్యక్తి కోసం గాలిస్తున్నట్లు పేర్కొన్నారు.

వ్యక్తి అనుమానాస్పద మృతి

జామి: మండలంలోని విజినిగిరి గ్రామానికి చెందిన గనివాడ అప్పలనాయుడు(35) అనుమాన స్పదంగా మృతి చెందిన ఘటన కలకలం రేపింది. దీనికి సంబంధించి శుక్రవారం స్థానికులు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. గ్రామానికి చెందిన అప్పలనాయుడు (35)కు వివాహం కాలేదు. తన తల్లి అచ్చియమ్మ (మాటలు రాని మహిళ)ను చూసుకుంటున్నాడు. పెళ్లి కాలేదన్న బాధతో తాగుడుకు అలవాటు పడ్డాడు. రెండు నెలల క్రితం పనికోసం హైదరాబాద్ వెళ్లి గత వవతికి గ్రామానికి వచ్చాడు. రెండునెలల క్రితం గ్రామంలో ఒక వ్యక్తి సెల్‌ఫోన్ పోవడం, దీనికి సంబంధించి మృతుడు మరో వ్యక్తి మధ్య కొంచెం వాదన చోటుచేసుకుంది. గురువారం రాత్రి సమయంలో సదరు వ్యక్తితో కలిసి తిరిగారు. అయితే కొంతసేపటికి గ్రామ శివారు వున్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద చనిపోయి కనిపించాడు. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలాన్ని సిఐ రవికుమార్ ఎస్ఐ వీరబాబు కలిసి పరిశీలించారు. శుక్రవారం ఉదయం గ్రామంలోకి డాగ్ స్క్వేడ్ వచ్చి పరిశీలించాయి. అనుమానాస్పద మృతిగా కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

బానాదిలో 66 మద్యం బాటిళ్లు స్వాధీనం

వేపాడ: మండలంలోని బానాదిలో శుక్రవారం గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు ఎక్సైజ్ సిఐ జి.రాజశేఖర నాయుడు తమ సిబ్బందితో దాడి జరిపి ఏ విధమైన పర్మిషన్ లేకుండా 66 మద్యం బాటిల్స్ తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఆయన వద్ద నుంచి బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దాడిలో ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

బంగారం చోరీ కేసులో నిందితుడు అరెస్ట్

రాజాం: రాజాం రూరల్ పరిధిలోని పొనుగుటివలసలో శేషగిరిరావు ఇంట్లో 27 తులాల బంగారం చోరీ కేసులో ఓ నిందితుడిని పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్‌పి రాఘవులు శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ బలిజిపేట మండలం అరసాడ పనుకువలస గ్రామానికి చెందిన గుజ్జల సుధాకర్‌ను అరెస్టు చేసి 10 గ్రాముల బంగారం, రెండు ఇనుప రాడ్లు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ప్రధాని నిందితుడు పరార్‌లో ఉన్నాడని, త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు.

ఘనంగా స్వాగతోత్సవ వేడుకలు

ప్రజాశక్తి- గరివిడి

స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కాలేజీలో శుక్రవారం ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయప్రసాద్ అధ్యక్షతన స్వాగతోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి విజయనగరం జెఎన్‌టియు గురజాడ విసి ప్రొఫెసర్ డి.రాజ్యలక్ష్మి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరి జీవితంలో విద్యార్థి దశ అమూల్యమైందని, విద్యార్థులు సృజనాత్మకతతో ఉద్యోగ, ఉపాధికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకొని అత్యున్నత స్థాయికి చేరుకోవాలన్నారు. సీనియర్ విద్యార్థులను జూనియర్ విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. మాజీ మంత్రి, అవంతి విద్యాసంస్థల చైర్మన్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత 23 సంవత్సరాలు నుంచి గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యను అందిస్తున్నామన్నారు. విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలకు అవసరమైన కమ్యూనికేషన్ స్కిల్స్, టెక్నికల్ స్కిల్స్ పెంపొందించే విధంగా కళాశాలలో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. చీపురుపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్. విజయలక్ష్మి మాట్లాడుతూ అభివృద్ధికి సాంకేతిక విద్య ఫ్లాట్‌ఫామ్ లాంటిదని తెలిపారు. విశాఖపట్నం విప్రో లీడ్ కన్సల్టెంట్ టి.సురేష్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల అకాడమిక్ రికార్డు బాగుండాలని అన్నారు. బ్రహ్మకుమారి హేమలత మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి సెల్ఫ్ మోటివేషన్, పాజిటివ్ యాటిట్యూడ్ ఉండాలన్నారు. అనంతరం అతిథులతో కలిసి మాజీ మంత్రి శ్రీనివాసరావు అవంతి క్రోనికల్ న్యూస్ లెటర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు అతిధుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అవంతి విద్యా సంస్థల ప్రతినిధి ఎమ్.మహేష్, అవంతి విద్యాసంస్థల డైరెక్టర్ చంద్రశేఖర్, వైస్ ప్రిన్సిపల్ బి.వెంకటరమణ, ఎఒ జి.అనిల్‌కుమార్, వివిధ విభాగాధిపతులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కఠిన చర్యలు తీసుకోండి

విజయనగరం టౌన్: గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, నిరంతరమైన నిఘాను ఏర్పాటు చేసి గంజాయి, డ్రగ్స్ నిర్మూలించాలని జనసేన నేత గురాన అయ్యలు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్‌కు విజ్ఞప్తి చేశారు. జిల్లాను డ్రగ్స్, గంజాయి రహిత జిల్లా గా మార్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయ్యలు మాట్లాడుతూ నేటి యువత గంజాయి, డ్రగ్స్‌కు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. అత్యంత ప్రమాదకరమైన మత్తు పదార్థాలను సేవించడంతో సకల అనర్థాలకు కారణమవుతున్నారన్నారు. నగరంతో పాటు జిల్లా వ్యాప్తంగా గంజాయి, డ్రగ్స్ దందా విస్తరిస్తుందన్నారు. లంకాపట్నం, జొన్నగుడ్డి, వైఎస్‌ఆర్‌నగర్, దాసన్నపేట, గాజులరేగ, పూలబాగ్ కాలనీ ప్రాంతాల్లో యువతకు కౌన్సిలింగ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జనసైనికులు పి. రవీంద్ర, ఎంటి రాజేష్, ఎమ్.పవన్ కుమార్, పధ్వీ భార్గవ్ తదితరులు పాల్గొన్నారు

సమస్యలపై 104 సిబ్బంది వినతి

ప్రజాశక్తి- గరివిడి

తమ సమస్యలను పరిష్కరించాలని 104 సిబ్బంది స్థానిక తహశీల్దార్, ఎంపిడిఒలకు వేర్వేరుగా శుక్రవారం వినతి పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ తమకి 3 నెలలుగా వేతనాలు ఇవ్వలేదని కుటుంబాలను పోషించటం చాలా కష్టం అవుతుందని వాపోయారు. ఉద్యోగులకు ఇన్స్యూరెన్స్ చేయించాలని, యాజమాన్యం నుంచి రావలసిన ఇతర బకాయిలు చెల్లించే విదంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుని ఉద్యోగులకు న్యాయం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో 104 ఉద్యోగులు సిహెచ్ కృష్ణ, డిఇఒ ఎం. దివ్య దేవామని పాల్గొన్నారు.

గుర్ల : నిరంతరం ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న తమకు ప్రభుత్వం జీతాలు విడుదల చేయాలని 104 సిబ్బంది ఎంపిడిఒ శేషుబాబు, తహశీల్దార్ ఆదిలక్ష్మి, మెడికల్ ఆఫీసర్ చెన్నైకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. గడిచిన మూడు నెలల నుంచి జీతాలు అందక పోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. తమకు జీతాలు వెంటనే చెల్లించాలని కోరారు. జీతాలు రాకపోతే తాము ఎలా జీవిస్తామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే 104 ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న జీతాలు పూర్తిగా చెల్లించాలని కోరారు.

వైద్య శిబిరానికి స్పందన

మెరకముడిదాం: మండలంలోని బైరిపురం గ్రామంలో రామమందిరం వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. విజయనగరం శ్రీ సాయి సూపర్ స్పెషాలిటీ డాక్టర్ ఏ.శ్రీరామ్మూర్తి ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సుమారు 200 మంది రోగులకు కడుపునొప్పి, ఫైల్స్, హెర్నియ, చెవి, ముక్కు, గొంతు, ఎముకులు, నరాలు, కీల్లు, ముడుకు నొప్పి, నడుం నొప్పి, హైడ్రోసిల్, జ్వరం, దగ్గు, ఆయాసం, ఊపిరి తిత్తులకు సంబంధించిన వ్యాధులకు, ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు.

ఎండిఎ కంపెనీలో గాయపడిన కార్మికుడు మృతి

ప్రజాశక్తి- బొబ్బిలి

స్థానిక గ్రోత్ సెంటర్లో ఉన్న ఎండిఎ ఫెర్రో ఎల్లాయిస్ పరిశ్రమలో గురువారం రాత్రి జరిగిన ప్రమాదంలో గాయపడిన కార్మికుడు గేదెల రామారావు విజయనగరం ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. దత్తిరాజేరు మండలం ఎస్.బూర్జ వలస గ్రామానికి చెందిన రామారావు ఎండిఎ పరిశ్రమలో కార్మికుడిగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. విధులు నిర్వహి స్తుండగా ప్రమాదవశాత్తు జారీ పడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే యాజ మాన్య ప్రతినిధులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స చేసి విజయన గరం రిఫర్ చేశారు. రామారావు ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి 10.30గంటల సమయంలో మృతి చెందాడు. కుటుంబ పెద్దదిక్కు మరణిం చడంతో కుటుంబ సభ్యులు, బంధువులు విలపిస్తున్నారు. మృతునికి భార్య సుజాత, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రూ.25లక్షలు నష్టపరిహారం ఇవ్వాలి

మరణించిన కార్మికుడు గేదెల రామారావు కుటుంబానికి రూ.25లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.శంకరరావు డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎండిఎ పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు పాటించకపోవడంతోనే కార్మికుడు ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందాడని అన్నారు. గ్రోత్ సెంటర్లో ఉన్న పరిశ్రమ యాజమాన్యాలు భద్రతా ప్రమాణాలను గాలికి వదిలేస్తున్నాయన్నారు. భద్రతా ప్రమాణాలు పాటించని యజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరణించిన కార్మికుని కుటుంబానికి రూ.25లక్షలు చెల్లించి ఆదుకోవాలని, మృతికి కారణమైన యాజమాన్యంపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో గ్రోత్ సెంటర్ సిఐటియు నాయకులు ఎస్.గోపాలం, శ్రామిక మహిళ సంఘం నాయకులు కె.పుణ్యవతి ఉన్నారు.

సంపూర్ణ పారిశుధ్యమే లక్ష్యంగా కార్యాచరణ

- గ్రామాల్లో వాస్తవ పారిశుద్ధ్య పరిస్థితులపై 9 నుంచి 13 వరకు సర్వే
- ఇంటింటికీ వెళ్లి సమాచార సేకరణ
- అధికారులతో కలెక్టర్ బిఆర్.అంబేద్కర్

ప్రజాశక్తి-విజయనగరంకోట

పారిశుధ్య లోపం కారణంగా ప్రబలే అతిసారం, మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల వ్యాప్తికి అడ్డుకట్ట వేసి జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య పరిస్థితులను నెలకొల్పడం ద్వారా సంపూర్ణ పారిశుధ్య జిల్లాగా రూపొందించే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఒక సమగ్ర కార్యాచరణకు నడుం బిగించారు. దీనిలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం క్షీణించడానికి గల కారణాలు గుర్తించి వాటిని సరిదిద్దేందుకు అవసరమైన చర్యలను వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో చేపట్టడమే ఈ సమగ్ర కార్యాచరణలోని ముఖ్యాంశం. దీనిలో భాగంగా జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో ప్రస్తుత పరిస్థితిని అంచనా వేసేందుకు శనివారం నుంచధీకార్యాచరణకు శ్రీకారం చుడుతున్నట్లు కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వెల్లడించారు. ప్రత్యేక కార్యాచరణపై శుక్రవారం పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి, వైద్య ఆరోగ్య, ప్రణాళిక శాఖల అధికారులతో తన కార్యాలయంలో సమావేశమై చర్చించారు. ముఖ్యంగా గ్రామాల్లో బహిరంగ మలవిసర్జన, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, వాటి వినియోగం తదితర అంశాల ఆధారంగా సర్వే వుంటుందన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఆరోగ్య కార్యకర్త, ఇంజనీరింగ్ సహాయకుల ఆధ్వర్యంలో నవంబరు 9 నుంచి 13వ తేదీ వరకు ఇంటింటికీ వెళ్లి పలు అంశాలపై సమాచారం సేకరించాలన్నారు. గ్రామాల్లో బహిరంగ మలవిసర్జన, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, వాటి వినియోగం తదితర అంశాల ఆధారంగా సర్వే వుంటుందన్నారు. సర్వేలో లభించిన సమాచారం ఆధారంగా జిల్లాలో మరుగుదొడ్లు లేని కుటుంబాలకు వాటిని నిర్మించడం, నిర్మాణం జరిగి వినియోగంలో లేని వ్యక్తిగత మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకురావడం, బహిరంగ మలవిసర్జన రహితంగా గ్రామాలను రూపొందించేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను చేపట్టడం, డ్రెయిన్ల మధ్యలో వున్న తాగునీటి పైపులైన్లను మార్పుచేసి వాటికి దూరంగా వేయడం వంటి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యంపై అవగాహన కల్పించడంలో మహిళలు ముఖ్యపాత్ర వహించాలని కలెక్టర్ చెప్పారు. వారిని కూడా ఈ ఉద్యమంలో భాగస్వాములను చేయనున్నట్టు చెప్పారు. సమావేశంలో డిఆర్‌డిఎ పీడీ కళ్యాణ చక్రవర్తి, డిపిఒ వెంకటేశ్వరరావు, గ్రామీణనీటిసరఫరా విభాగం ఎస్ఇఉమాశంకర్, సిపిఒ పి.బాలాజీ, పంచాయతీరాజ్ ఎస్ఇ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విధుల నుంచి అన్యాయంగా తొలగించారు

ప్రజాశక్తి- బొబ్బిలి

స్థానిక మున్సిపాలిటీ పరిధి గొల్లపల్లి గ్రామం పదో వార్డు హరిజన వీధిలో ఉన్న డిపియుపి మున్సిపల్ స్కూల్లో గత ఇరవై ఏళ్ళుగా తల్లి కూతుర్లు ఆయాలుగా విధులను నిర్వర్తిస్తు కుటుంబ పోషణ చేసుకుంటున్నారు. పార్వతీ తల్లికి వయసు మీద పయపడటంతో స్కూల్లో ఆయా పని చేయలేక ఆమె పనిని కూతురు పార్వతి బాధ్యతగా గత ఆరు సంవత్సరాలుగా చేస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వార్డులో ఉన్న చోటా రాజకీయ నాయకులకు చిరు ఉద్యోగంపై కన్నుపడి రాజకీయ కక్షతో ఆమెను విధుల నుంచి తొలగించారు. కారణం లేకుండా చేయని తప్పును ఎత్తిచూపి విధుల నుంచి తొలగించడం అన్యాయమని పార్వతీ ఆవేదన వ్యక్తం చేసింది. పది సంవత్సరాలు నుంచి భర్తకు దూరమై కన్నవారు ఇంటివద్ద తలదాచుకొని వృద్ధాప్యంలో ఉన్న తల్లిని, మతి స్థిమితం లేని చెల్లిని చూసుకుంటూ జీవనం సాగిస్తున్న తమపై కక్ష సాధించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తమని ఆయా వృత్తి నుంచి తొలగిస్తే బతకడం కష్టమవుతోందని కన్నీటి పర్యంతమైంది. ఇదే విషయంపై హెడ్ మాస్టర్ శ్రీనివాసరావును వివరణ కోరగా ఆమె పని తనం బాగోలేదని అందుకే తొలగించామని అనడం విశేషం. విద్యా కమిటి మీటింగ్‌లో కమిటీ సభ్యులు ఆమెను తొలగించాలని కోరారన్నారు. ఏది ఏమైనా ఆమెను తొలగించడానికి రాజకీయ ఒత్తిళ్లే కారణమని ఇట్టే అర్థమవుతుంది. హెడ్ మాస్టర్ శ్రీనివాసరావు కూడా రాజకీయ నాయకులకు తలొంచాడరని సమాచారం.

జాకేరు విద్యుత్ ఫీడర్‌లో జంగిల్స్ తొలగింపు

ప్రజాశక్తి - వేపాడ

మండలంలోని జాకేరు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా చేసే తీగలకు ఉన్న అడ్డంకులను సిబ్బంది శుక్రవారం తొలగించారు. వైర్లపై నుంచి ఉన్న చెట్ల కొమ్మలను జెసిబి పెట్టి తొలగించారు. ఈ కార్యక్రమంల విద్యుత్తు సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపిడిఒపై విచారణ

భోగాపురం: భోగాపురం ఎంపిడిఒ ఎన్నికల కోడ్ ఉల్లంఘించారనే వ్యవహారంలో జిల్లా పరిషత్ సిఇఒ సత్యనారాయణ శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో విచారణ జరిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పటికీ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారని ఎంపిడిఒ కిరణ్ కుమార్‌కు జిల్లా జాయింట్ కలెక్టర్ సేతు మాధవ్ షోకాజ్ నోటీస్ జారీ చేసిన విషయం తెలిసిందే. దీనికి ఎంపిడిఒ వివరణ కూడా ఇచ్చారు. అయినప్పటికీ తాజాగా జిల్లా పరిషత్ సిఇఒను విచారణ చేయాలని ఆదేశించారు. ఈ మేరకు ఆయన కార్యాలయానికి వచ్చి ఎంపిడిఒతో పాటు తహశీల్దార్ సురేష్, ఎఒ కామేశ్వరరావుల నుంచి సమావేశం నాడు ఏం జరిగిందో వారి నుంచి వివరాలు రికార్డు చేశారు. జిల్లా పరిషత్ ఎఒ ఏ త్రినాధరావు పాల్గొన్నారు.

భవానీ పీఠం ప్రారంభం

ప్రజాశక్తి - పూసపాటిరేగ

దైవభక్తి ప్రతి మానవునికి ఉండాలని విజయనగరం మాజీ ఎమ్‌పి బొత్స ఝాన్సీలక్ష్మీ అన్నారు. శుక్రవారం మండలంలోని కొత్త కొప్పర్లలో రూ.20 లక్షల వ్యయంతో కీర్తిశేషులు బొత్స గురినాయుడు, ఈశ్వరమ్మ దంపతుల జ్ఞాపకార్థం నిర్మించిన దుర్గా భవానీ పీఠాన్ని ఆమెతో పాటు బొత్స లక్షణ రావు ప్రారంభించారు. బొత్స ఝాన్సీతో పాటు బొత్స లక్ష్మణరావు, కన్నమ్మ దంపతులు దుర్గ భవానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సర్పంచ్ సంకాబత్తుల సత్తిబాబు దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

సినిమా ప్రారంభం

వేపాడ: మండలంలోని బానాది గ్రామంలో నూతన నటీనటులతో 'అమ్మను బాగా చూసుకో' సినిమాను నిర్మిస్తున్నట్లు డైరెక్టర్ గొంప నాగభూషణం తెలిపారు. ఈ మేరకు శుక్రవారం తన నివాసంలో క్లాప్స్ కొట్టి సినిమాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన బంధాలను మరిచిపోతున్న తరుణంలో ఒక మంచి సినిమాను ప్రేక్షకులకు ఒక మంచి కథతో ప్రజాదరణ పొందే విధంగా నిర్మిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి రాష్ట్ర గ్రామసేవా కోఆర్డినేటర్ సత్యనారాయణ, సత్యసాయి విజయనగరం జిల్లా సేవా కోఆర్డినేటర్ మనోహర్, కో డైరెక్టర్ నగేష్, అసూస్ డైరెక్టర్ శ్రీను, అసిస్టెంట్ డైరెక్టర్ కన్నబాబు నటీనటులు తదితరులు పాల్గొన్నారు.

స్థల పరిశీలన

నెల్లిమర్ల: నగర పంచాయతీలో మురుగు నీటి శుద్ధి ప్లాంట్ స్థలాన్ని అధికార్లు శుక్రవారం పరిశీలించారు. స్థానిక విశ్వంభర పాఠశాల వెనుకలో ప్రతిపాదిత స్థలానికి ప్రత్యామ్నాయ స్థలాన్ని తహశీల్దారు పి. సుదర్శనరావు, కమిషనర్ కె. అప్పలరాజు పరిశీలిం చారు. ఈ పరిశీలనలో టిపిఎస్ పి ఫిలిప్, సర్వేయర్, విఆర్ఒలు ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై కౌన్సిలింగ్

గరివిడి : మండలంలోని శివరాం గ్రామంలో 14 ఏళ్ల బాలికకు అదే గ్రామానికి చెందిన యువకుడితో బాల్య వివాహం చేసేందుకు ఇరు కుటుంబాలు నిశ్చయించుకున్న సమాచారం తహశీల్దార్‌కు తెలియడంతో శుక్రవారం బాలిక తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. బాల్య వివాహాన్ని నిరోధించాలని కోరుతూ తహశీల్దార్, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ బృందం గ్రామంలోని బాలిక తల్లి మీసాల లక్ష్మి, బాలిక మీసాల తులసి, ఇరువురికి కౌన్సిలింగ్ ఇచ్చారు. బాల్య వివాహ అనర్థాలపై అవగాహన కల్పించారు. చిన్న వయసులో పెళ్లి చేయడం వల్ల శారీరక, మానసిక, ఎదుగుదల లేక ఆరోగ్యం క్షీణించే అవకాశం ఉందని బాలిక తల్లికి వివరించారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ రాష్ట్ర ప్రతినిధి భోగాపురపు శ్రీదేవి, రీజియన్ ప్రతినిధి ఎం హరీష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు పోలీస్, చీపురుపల్లి నియోజకవర్గం అధ్యక్షుడు బూర సూర్యనారాయణ, మహిళా పోలీస్ సునీత, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మిస్సింగ్ మొబైల్ ట్రాకింగ్ సిస్టం ఏర్పాటు : ఎస్‌పి

- ఫిర్యాదుల స్వీకరణకు మొబైల్ నంబరు 8977915606
- 300 మొబైల్స్ ట్రేస్ చేసి, బాధితులకు అందజేత

ప్రజాశక్తి-విజయనగరంకోట

జిల్లాలో వివిధ ప్రాంతాల్లో పోగొట్టుకున్న మొబైల్స్‌ను ట్రేస్ చేసి, వాటిని తిరిగి బాధితులకు అందజేసేందుకు జిల్లాలో ప్రత్యేకంగా మిస్సింగు మొబైల్ ట్రాకింగ్ సిస్టంను ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్‌పివకుల్ జిందాల్ తెలిపారు. ఇటీవల కాలంలో పలువురు బాధితులు పోగొట్టుకున్న 300 మొబైల్స్‌ను ట్రాక్‌చేసి పట్టుకున్న పోలీసులు వాటిని శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్‌పి చేతుల మీదుగా అందజేశారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను పాపారావుకు అందిస్తున్న ఎస్‌పి జిందాల్

ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ మొబైల్స్‌ను పోగొట్టుకున్న బాధితులు ఇకపై సైబరు సెల్ కార్యాలయానికి రావాల్సిన అవసరం లేదని, తమకు దగ్గరలోని పోలీసు స్టేషన్‌ను సంప్రదించి, మొబైల్ పోయినట్లు లేదా మిస్ అయినట్లుగా ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. అదే విధంగా 8977945606 అనే మొబైల్ నంబరుకు మొబైల్ పోగొట్టుకున్న మెసేజ్ పంపినట్లయితే ఒక గూగుల్ ఫారంను వారికి పంపుతామన్నారు. మొబైల్ పోగొట్టుకున్న వ్యక్తులు పూర్తి చేసినట్లయితే, వాటిని ట్రేస్ చేసి, బాధితులకు తిరిగి అందజేస్తామని తెలిపారు. 'మిస్సింగు మొబైల్ ట్రాకింగ్ సిస్టం' ద్వారా పోయిన మొబైల్ ట్రాక్ చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. జిల్లాలో సుమారు 5.5 కోట్ల విలువైన 3000 మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసి, బాధితులకు ఇప్పటి వరకు అందజేశామన్నారు. కొంతమంది నేరస్థులు గంజాయి అక్రమ రవాణ, హత్యలు, ఇతర నేరాలను చేసేందుకు వినియోగించిన తరువాత, ఆయా నేరాల నుండి తప్పించుకొనే క్రమంలో నేరస్థులు మొబైల్స్ పారేస్తారని, అటువంటి మొబైల్స్ ఎవరైనా వాడినట్లయితే పోలీసులు, కోర్టుల నుండి తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని తెలిపారు. కావున, ఎవరికైనా మొబైల్ దొరికితే వాటిని స్థానిక పోలీసు స్టేషనుకు అప్పగించాలని ఎస్‌పి కోరారు. సమావేశంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, విజయనగరం డిఎస్‌పి ఎం.శ్రీనివాసరావు, సైబరు సెల్ సిఐ ఎల్. అప్పలనాయుడు, ఎస్‌బి సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.ఎస్.ఆర్.కె.చౌదరి, సైబరు సెల్ ఎస్ఐలు ప్రశాంత కుమార్, నజీమా బేగం పాల్గొన్నారు.

మహారాజశ్రీ రాజాం సీనియర్ సివిల్ జడ్జి కోర్టువారి దివ్యసముఖమునకు
SOP 4/2024

Between :
రెడ్డి పార్వతి ....పిటిషనరు
And :
రెడ్డి సతీష్ ....రెస్పాండెంటు

జనరల్ నోటీసు

ఇందుమూలంగా పై పిటిషనరు రాజాం సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో SOP 4/2024 దాఖలు చేసియున్నారు. పై తెలిపిన పిటిషనరు భర్త రెడ్డి లక్ష్మయ్య తే 1-2-2024ది మరణించినారు. ఆ కారణంగా సదరు రెడ్డి లక్ష్మయ్య పాలకొండ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ నందు తన అకౌంటులో 4,00,000/- రూపాయలు డిపాజిట్ డబ్బులు కొరకు సంప్రదించగా అందులకు వారు వారసత్వపు సర్టిఫికేటు తీసుకొని రమ్మని ఆదేశించినారు. కావున పైన తెల్పిన SOP 4/2024 సీనియర్ సివిల్ జడ్జి కోర్టు రాజాం వున్నందున **తే 22-11-2024ది ఉదయం 10-30 గం॥లకు** స్వయంగా కాని, మీ తరపున న్యాయవాది ద్వారా గాని హాజరై మీ యొక్క ఆక్షేపణలను తెలియజేయగలరు.

శ్రీ కిమిడి రామినాయుడు
శ్రీ కె.అప్పలనాయుడు
అడ్వకేట్స్, రాజాం,
సెల్ : 7093852566

పబ్లిక్ నోటీస్

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ అయిన విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం, చిట్టివలస, తగరపువలస కాపురస్తులు వడ్డే కృష్ణగారి కుమారుడు వడ్డే షణ్ముఖరావు ఇచ్చిన బోగట్టా ప్రకారం నా క్లయింట్ ఇంటి యొక్క ఒరిజినల్ దస్తావేజులు మరియు ఇతర దస్తావేజులు జెరాక్సీ నిమిత్తము తే 13-02-2024దిన నా క్లయింట్ ఇంటి వద్ద నుండి బయలుదేరి ఆర్‌టిసి కాంప్లెక్స్‌కు వెళ్ళి అక్కడ నుండి కోట జంక్షన్‌కు వచ్చియున్నారు. సదరు దస్తావేజులను కోట జంక్షన్ వద్ద గల జెరాక్సీ అతనికి ఇచ్చుటకు చూడగా అందులో దస్తావేజు నెంబరు 8972/2021 కనబడలేదు. వచ్చిన దారి వెంబడి వెతకగా సదరు దస్తావేజులు కనిపించలేదు. చుట్టు ప్రక్కల వారిని దస్తావేజులు గురించి వాకబు చేయగా ఎవరికీ దొరకలేదని చెప్పియున్నారు. నా క్లయింట్స్ విషయమై వన్‌టౌన్ పోలీసు స్టేషన్, విజయనగరం వారికి సదరు దస్తావేజులు పోయినవని ఫిర్యాదు చేసియున్నారు. (అప్లికేషన్ నెం : MLD012400395394 Dt: 18-01-2024) సదరు ఒరిజినల్ దస్తావేజు ఎవరికైనా దొరికన యెడల క్రింది నెంబరుకు సంప్రదించి అందజేయగలరు. అటులకాక సదరు ఒరిజినల్ దస్తావేజుతో ఏ విధమైన చట్టవ్యతిరేక చర్యలు చేయరాదని, అట్టివి చట్టరీత్యా చెల్లనేరవని ఇందుమూలముగా పత్రికా ప్రకటన చేయడమైనది.

ఇట్లు
ALTI DIVYA SREE,
Advocate,
Anandapuram Colony,
Surya Nagar, Jammu,
Vizianagaram, Cell: 8106077135

IN THE HONOURABLE COURT OF THE 2ND ADDITIONAL JUNIOR CIVIL JUDGE - CUM-SPECIAL MOBILE: VIZIANAGARAM
O.S.No.178/2024

Between:
Todupuri Rudra Prasad...Plaintiff / Petitioner
And:
Mallareddi Lakshmi and others
.....Defendants/Respondents

TO: -
Defendants NO. 1 to 3

Defendant No.1: Mallareddi Laskhmi W/o.late Thrinadha Rao, Employee Door No.1- 12-31, Chakali Veedhi, Contonment Vizianagaram Town.

Defendant No.2: Mallareddi Bharghav Sai, S/o.late Thrinadha Rao, Employee Door No.1-12-31, Chakali Veedhi, Contonment Vizianagaram Town.

Defendant No.3: Mallareddi Himaja, D/o.late Thrinadha Rao, Door No.1-12-31, Chakali Veedhi, Contonment Vizianagaram Town.

NOTICE

Please take notice that the above named petitioner filed a suit against defendants 1 to 3, for recovery of amount from the defendants 1 to 3 issue to notice to the defendants 1 to 3 and for service of summons notice, in the meanwhile as per the Honourable Court Order issue notice to the D.1 to D.3, and the same stands posted to **22-11-2024** on that day you have to appear before this Honourable court either personally or through an Advocate by **10.30 A.M** along with your documents, failing which the matter will be decided in your absence as per Law.

MAJJI YOGESWARA RAO,
ADVOCATE, VIZIANAGARAM.